www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు


జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -223 శనివారం15 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# హస్తం హవా

24,729 ఓట్ల మెజారిటీ

**ఉప పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు**

**ప్రతిరౌండ్‌లోనూ ఆధిక్యం ప్రదర్శించిన కాంగ్రెస్**

**బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓటమి**


**డిపాజిట్ కోల్పోయిన బీజేపీ నాలుగో స్థానంలో నోటా**

2 లో




# బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సునామీ





**243 స్థానాలకు గాను 203 సీట్లను కైవసం చేసుకున్న కూటమి**

**గతంలో కంటే రెట్టింపు సీట్లు సాధించిన జేడీయూ**

**34 స్థానాలకే పరిమితమై మహాగఠబంధన్**

**ఘోరంగా దెబ్బతిన్న ఆర్‌జేడీ, కాంగ్రెస్ పార్టీ**

**మరోసారి బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్**

**నవంబర్ 14ప్రజావినికిడి,**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఓట్ల లెక్కింపు పూర్తి కాగా... మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 203 సీట్లను కైవసం చేసుకున్న ఎన్డీయే, డబుల్ సెంచరీ మైలురాయిని దాటింది. ఈ భారీ విజయంతో బీహార్‌లో మరోసారి డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.**మిగతాది** 2లో...




# విశాఖ సదస్సు బిగ్ హిట్

**ఏపీకి రూ. 11.91 లక్షల కోట్ల పెట్టుబడులు!**

**విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం**

**రాష్ట్రానికి రూ. 11.91 లక్షల కోట్ల పెట్టుబడులు**

**మొత్తం 400 ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రభుత్వం**

**13.32 లక్షల మందికి ఉపాధి అవకాశాలు**

**నవంబర్ 14ప్రజావినికిడి,**

ఇంధనం, ఐటీ, పరిశ్రమల రంగాల్లో కీలక ఎంఓయూలు విశాఖపట్నం వేదికగా జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు కూటమి ప్రభుత్వానికి భారీ విజయాన్ని అందించింది. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తరలివచ్చాయి**మిగతాది** 2లో...

# మా బాధ్యత పెరిగింది

**హరీశ్‌రావు అసూయ, కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి**

**హైదరాబాద్‌ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇప్పటికైనా తీరు మార్చుకోవాలి**

**కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో లేరు**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయంపై సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్**నవంబర్ 14ప్రజావినికిడి,**


జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తర్వాత తమ బాధ్యత మరింత పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించామనీ, దానిలో భాగంగా మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, మూసీ పునరుజ్జీవం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, గోదావరి జలాల తరలింపు లాంటి **మిగతాది** 2లో...

# బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..

**బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదన్న రాహుల్ గాంధీ**

**రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడుతున్నామన్న కాంగ్రెస్ నేత**

**బీహార్‌లో 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్**



బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బీహార్‌లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బీహార్ ఎన్నికలు మొదటి నుంచి న్యాయంగా జరగలేదని ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తమ పార్టీ ఓటమి పాలైందని తెలిపారు.**మిగతాది** 2లో...


# ఎగ్జిట్ పోల్స్‌కు అందని ఫలితాలు భారీ మెజార్టీని గుర్తించని సర్వేలు




పాట్నా,**నవంబర్ 14ప్రజావినికిడి,** బిహార్ ఎన్నికల ఫలితాలను అంచనా వేయడంలో ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించిన సర్వే సంస్థలు సఫలమయ్యాయా అంటే ఔననే చెప్పవచ్చు. కానీ వారు ఊహించని విధంగా ఎన్‌డిఎ విజయం నమోదయ్యింది. ఇది పోల్ సర్వేకు అందనంతగా ఉంది. అన్ని సంస్థలూ బిహార్‌లో ఎన్డీయే కూటమి విజయాన్ని అంచనా వేసినప్పటికీ.. 200 సీట్లు దాటుతాయని ఏ సర్వే సంస్థా అంచనా వేయకపోవడం గమనార్హం**మిగతాది** 2లో...

# "కర్మ హిట్స్ బ్యాక్"...

**జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్**



హైదరాబాద్,**నవంబర్ 14ప్రజావినికిడి,**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె 'ఎక్స్' వేదికగా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది**మిగతాది** 2లో...

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**ఈనెల 16 నుచే ప్రత్యేక సర్వీసులు**



హనుమకొండ **నవంబర్ 14ప్రజావినికిడి,**తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన మేడారం జాతరకు భక్తులందరూ సమ్మక్క-సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులను సమర్పించుకునేందుకు ఆర్టీసీ వరంగల్ రీజియన్ నుంచి స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు.**మిగతాది** 2లో...

# గెలుపోటములు సహజం

**జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు**

**ప్రతిపక్షపార్టీగా కొట్‌ఆడుతూనే ఉంటాం**




హైదరాబాద్,**నవంబర్ 14ప్రజావినికిడి,**

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు.**మిగతాది** 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# హస్తం హవా

**హైదరాబాద్,నవంబర్ 14(జర్నలిస్ట్ వార్త):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్ నుంచి ఆధిక్యాన్ని ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యం కొనసాగింది. కాగా, ఈ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. శుక్రవారం యూసుఫ్‌గూడ లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి నవీన్ యాదవ్ ఆధిక్యంలో కొనసాగారు. మొత్తం 10 రౌండ్ల లెక్కింపు ముగిసేసరికి ఆయనకు 98,988 ఓట్లు రాగా, మాగంటి సునీతకు 74,259 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు వచ్చాయి.

**ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యం**
ఓట్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకున్నారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్‌కు 8,911 ఓట్లు, బీఆర్ఎస్‌కు 8,864 ఓట్లు లభించడంతో.. 47 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో కాంగ్రెస్ తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. రెండో రౌండ్‌లో కాంగ్రెస్ 9,691 ఓట్లు సాధించగా, బీఆర్ఎస్ 8,609 ఓట్లు పొందింది. ఐదో రౌండ్ ముగిసేసరికి కాంగ్రెస్ ఆధిక్యం 12,859 ఓట్లకు చేరింది. ఆరో రౌండ్ నుంచి తొమ్మిదో రౌండ్ ముగిసే సమయానికి కాంగ్రెస్ ఆధిక్యం 23,921 ఓట్లకు పెరిగింది. మధ్యలో కొన్ని రౌండ్లలో బీఆర్ఎస్ పుంజుకున్న ప్పటికీ కాంగ్రెస్ తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ విజయం దిశగా సాగింది. కౌంటింగ్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం కాగా, అందులోనూ కాంగ్రెస్‌కే ఎక్కువ ఓట్లు లభించాయి. మొత్తం 101 పోస్టల్ ఓట్లు పోలవ్వగా, 96 చెల్లిన ఓట్లలో కాంగ్రెస్‌కు 43, బీఆర్ఎస్‌కు 25, బీజేపీకి 20 ఓట్లు వచ్చాయి.

**బీఆర్ఎస్ గట్టి పోటీ.. బీజేపీకి నిరాశ**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఆ పార్టీ తీవ్రంగానే శ్రమించింది. జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని గట్టి ప్రయత్నమే చేసింది. ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ప్రతి రౌండూ ముగిసేసరికి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత వెనుకంజలోనే ఉన్నారు. సానుభూతి ఏమాత్రం పని చేయలేదు. ఈ ఎన్నికలో ప్రభావం చూపుతామని భావించిన బీజేపీకి తీవ్ర నిరాశే ఎదురైంది. కేంద్ర మంత్రులు తిరిగినా ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపలేదు. ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

**నోటాకు 1863 ఓట్లు**
ఈ ఎన్నికలో ప్రధాన పార్టీలతో పాటు పలు చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉండటం గమనార్హం. అయితే, ఏ అభ్యర్థికీ ఓటు వేయని వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. నోటాకు 1,863 ఓట్లు రావడం, ప్రధాన పార్టీల తర్వాత నాలుగో స్థానంలో నిలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇతర అభ్యర్థులకు వెయ్యి కంటే తక్కువ ఓట్లు వచ్చినట్లు ఎన్నికల కమిషన్ వెల్లండించిన గణాంకాల ప్రకారం తెలుస్తోంది. మొత్తానికి ఈ ఉపఎన్నిక ఫలితం రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చినట్టయింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవడం బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మా బాధ్యత పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)
ఈ గెలుపుతో తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం, ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్‌కు తెలియదనీ, ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం, అధికారంలో ఉంటే సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసనీ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారనీ, పోలైన ఓట్లలో 51 శాతం కాంగ్రెస్‌కు, 38 శాతం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి ఓటు వేశారని విశ్లేషించారు. తమ ప్రభుత్వ రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా గమనించి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని సంతృప్తి వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలతో ప్రభుత్వంపై బీఆర్ఎస్ విషం చిమ్మిందనీ, అభివృద్ధిలో ప్రధాన ప్రతిపక్షం సహకరించకపోగా, ప్రతీ సందర్భంలోనూ అవహేళన చేసే ప్రయత్నం చేసిందని విమర్శించారు.
హైడ్రా, మూసీ విషయంలో ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశారని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోకుండా సహాయ నిరాకరణ చేస్తున్నారనీ, ఆయన వల్లే రాష్ట్ర అభివృద్ధికి విఘాతం ఏర్పడుతున్నదని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తానే అభ్యర్థిగా మారి పనిచేస్తే 17 వేల ఓట్లు వచ్చాయనీ, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉందన్న విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ ఫలితాల తర్వాత అయినా కేంద్రమంత్రి తన వ్యవహారశైలి మార్చుకోవాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం భూకంపం వచ్చే ముందు వచ్చే అలర్ట్ లాంటిదనీ, గమనించకుంటే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అభివృద్ధికి సహకరించాలనీ, ఆయన్ని రాష్ట్ర సచివాలయానికి సాదరంగా ఆహ్వానిస్తున్నానని చెప్పారు. కేంద్రం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులపై చర్చిద్దామనీ, దీనికి సంబంధించి సమీక్ష నిర్వహించి, నివేదిక రూపంలో రాష్ట్ర ఎంపీలకు ఇవ్వాలని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన సూచించారు.
అసూయ, అహంకారం తగ్గించుకోండి
జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాల తర్వాతైనా బీఆర్ఎస్ నాయకులు టీ హరీశ్‌రావు అసూయను, ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అహంకారాన్ని తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనీ, ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల శాతంతో పోల్చితే, బీఆర్ఎస్, బీజేపీ రెండింటికీ కలిపినా అన్ని ఓట్లు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు వారి అసూయ, అహంకారాన్ని గమనిస్తున్నారనీ, సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేండ్లు ఉందనీ, వచ్చే రెండేండ్లు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలనీ, సమస్యలు ఉంటే ప్రశ్నించి, ధర్నాలు చేయాలని సూచించారు. 'మీ సోషల్ మీడియాలో మీరు చెప్పిందే రాస్తారు. అదే నిజమని మీరే భ్రమల్లోకి వెళితే ఎలా?' అని ప్రశ్నించారు.వ్యాపార దృక్పథంతో కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారం వ్యాప్తిచేస్తున్నాయనీ, కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నా కొన్ని ఛానళ్లు బీఆర్ఎస్ హవా మొదలైందని వార్తలు వేశాయని వ్యంగ్యంగా అన్నారు. మీడియా చానల్స్ దయచేసి విశ్వసనీయతను కోల్పోవద్దనీ, తమపై ఏదైనా వ్యతిరేకత ఉంటే మరోరకంగా చూపించాలని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరుగుతూ వస్తోందని తెలిపారు. 2023 ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయనీ, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లు రాగా, ఇప్పుడు 51 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చారని విశ్లేషించారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లో లేరనీ, ఆయన ఆరోగ్యం కూడా సరిగా ఉన్నట్టు లేదన్నారు. ఆయనపై తనకు సానుభూతి మాత్రమే ఉందనీ, ఆయన గురించి ఏం మాట్లాడబోనని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా సీఎం చెప్పారు.

# ఎన్డీయే సునామీ

(మొదటి పేజీ తరువాయి)
ఈ ఎన్నికల్లో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ (యునైటెడ్) 85 సీట్లతో అద్భుతమైన పునరాగమనం చేసింది. 2020 ఎన్నికల్లో కేవలం 43 సీట్లు మాత్రమే గెలిచిన జేడీయూ, ఈసారి రెట్టింపు స్థానాలు దక్కించుకోవడం విశేషం. కూటమిలోని ఇతర పక్షాలైన ఎల్‌జేపీ (ఆర్‌వీ) 19, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఉపముఖ్యమంత్రులు సామ్రాట్ చౌధరీ, విజయ్ కుమార్ సిన్హా సహా గాయని మైథిలీ ఠాకూర్, శ్రేయసి సింగ్ వంటి ప్రముఖులు గెలుపొందారు.
మరోవైపు, ప్రతిపక్ష మహాగఠబంధన్ ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. 2020లో 110 సీట్లు గెలుచుకున్న ఈ కూటమి, ఈసారి కేవలం 34 స్థానాలకే పరిమితమైంది. తేజస్వి యాదవ్ నేతృత్వంలోని ఆర్‌జేడీ 75 సీట్ల నుంచి 25 స్థానాలకు పడిపోగా, కాంగ్రెస్ పార్టీ 19 నుంచి 6 సీట్లకు దిగజారింది. ఇది కాంగ్రెస్ చరిత్రలోనే రెండో అత్యంత పేలవమైన ప్రదర్శన. వామపక్షాలు 3 సీట్లకే సరిపెట్టుకున్నాయి.ఈ ఫలితాలతో బీహార్ రాజకీయాల్లో ఎన్డీఏ తన పట్టును మరింత బిగించినట్లయింది. ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్, ఎన్డీఏ కూటమి పాలన కొనసాగడం ఖాయమైంది.

## మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

(మొదటి పేజీ తరువాయి)
జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ భక్తుల సౌకర్యార్థం హనుమకొండ నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు ఈనెల 16ఆదివారం నుంచి నడపడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి భక్తుల రద్దీకనుగుణంగా మేడారంకు బస్సులు నడపబడుతుందని, మేడారం ప్రత్యేక బస్సుల ఆపరేషన్ నిర్వహణకు హనుమకొండ బస్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు 24 గంటలు ప్రయాణికుల సేవలకు అందుబాటులో ఉంటారని, అన్ని ఎక్స్?ప్రెస్, పల్లెవెలుగు బస్సులలో మహిళలకు, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఉచిత ప్రయాణానికి అనుమతించబడుతుందని కావున మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా వారి మొక్కలను తీర్చుకోగలరని కోరారు.

## బీహార్ ఫలితాలు నిజంగా ఆశ్చర్యపరిచాయి..

(మొదటి పేజీ తరువాయి)
రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ఫలితాలను సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటమని ఆయన వ్యాఖ్యానించారు. మహాఘట్‌బంధన్‌పై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జేడీయూ కూటమి 200కు పైగా స్థానాలు గెలుచుకోగా, ఆర్జేడీ–కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ 34 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీకి ఇది రెండో అత్యంత దారుణ ఓటమి. 2010లో కాంగ్రెస్ పార్టీ 4 స్థానాలు మాత్రమే గెలుచుకుంది.

## "కర్మ హిట్స్ బ్యాక్"...

### జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత

(మొదటి పేజీ తరువాయి)
. ఎవరి పేరును గానీ, ఏ పార్టీ పేరును గానీ, ఏ అంశాన్ని గానీ ప్రస్తావించకుండా ఆమె కేవలం మూడు పదాల్లో ట్వీట్ చేయడం గమనార్హం.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరుణంలో ఆమె ఈ ట్వీట్ చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ సుమారు 24 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలోనే కవిత ఈ ట్వీట్ చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు



# గెలుపోటములు సహజం

(మొదటి పేజీ తరువాయి)
ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్ల ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు. జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో అని కేటీఆర్ అన్నారు.

# విశాఖ సదస్సు బిగ్ హిట్

(మొదటి పేజీ తరువాయి)
. మొత్తం 400 అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) ద్వారా సుమారు రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించింది.ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో 13,32,445 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రభుత్వం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడంతో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.సదస్సు ప్రారంభమైన తొలిరోజే రూ. 8.26 లక్షల కోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. ఇక రెండో రోజు ముఖ్యమంత్రి సమక్షంలో 41 ఎంఓయూల ద్వారా రూ. 3.50 లక్షల కోట్లు, ఇతర మంత్రుల సమక్షంలో 324 ఒప్పందాల ద్వారా రూ. 8.41 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు జరిగాయి. ఇంధనం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు–వాణిజ్యం, ఏపీ సీఆర్డీఏ, మున్సిపల్ శాఖల పరిధిలో ఈ కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ సదస్సు విజయవంతం కావడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.విశాఖ భాగస్వామ్య సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 400 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ మేరకు జరిగిన ఒప్పందాల ద్వారా రూ. 11,91,972 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. 13,32,445 ఉద్యోగాలపై హామీ పొందింది. ఇవీ గత రెండు రోజులుగా వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూల విలువ. మొత్తంగా 7 రంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఏపీసీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐ అండ్ ఐ, పరిశ్రమలు - వాణిజ్యం, ఐటీ, మున్సిపల్ శాఖల్లో ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో విశాఖ సమ్మిట్ మొదటి రోజునే బిగ్ హిట్ అయింది. ప్రభుత్వ అంచనాలకు మించి పరిశ్రమలు స్పందించాయి. మొత్తంగా 410 ఎంఓయూల ద్వారా రూ. 10 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసుకుంది. అయితే ఆ అంచనాలకు మించి పారిశ్రామిక వేత్తల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.
భాగస్వామ్య సదస్సుకు ముందు రోజే భారీ ఎత్తున పెట్టుబడులు రాగా సదస్సు రెండో రోజున అంతకు మించిన స్పందన కన్పించింది. సదస్సు తొలి రోజైన శుక్రవారం నాడు 365 ఎంఓయూలు కుదుర్చుకోగా... వీటి ద్వారా రూ. 8,26,668 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. అలాగే ఈ ఎంఓయూల ద్వారా 12,05,175 మందికి ఉద్యోగాలు ఇచ్చేలా వివిధ పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. ఇదంతా ఒక్క రోజులోనే జరిగింది.

**ముఖ్యమంత్రి సమక్షంలో...**
భాగస్వామ్య సదస్సు సందర్భంగా గత రెండు రోజుల్లో సీఎం సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ. 7,15,490 కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 5,42,761 మంది ఉద్యోగాలకు హామీ పొందింది రాష్ట్ర ప్రభుత్వం. భాగస్వామ్య సదస్సు తొలి రోజున వివిధ రంగాలకు చెందిన కంపెనీలతో ముఖ్యమంత్రి వరుస భేటీలు నిర్వహించారు. గురువారం వరుసగా 15 భేటీలు నిర్వహిస్తే.. శక్రవారం కూడా దాదాపు అదే స్థాయిలో ముఖ్యమంత్రి వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సీఎం సమక్షంలో ఎంఓయూలు చేసుకున్న సంస్థల్లో ఏఎం గ్రీన్ మెటల్స్ అండ్ మెటీరియల్స్, ఎకోరెన్ ఎనర్జీ, జాక్సన్ గ్రీన్, జీఎంఆర్ ఎనర్జీ, ఎస్సార్ రెన్యువబుల్స్, వారీ గ్రూప్, సీసన్ గ్లోబల్ ట్రేడింగ్, ఎస్ఏఈఎల్, జేఎం బాక్సీ, శ్రీ సిమెంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్, హిందుస్థాన్ షిప్‌యార్డ్, టాటా పవర్, పతంజలి ఫుడ్, ఇండస్ కాఫీ, కెల్లాగ్ ఇండియా తదితర సంస్థలు ఉన్నాయి.

# ఎగ్జిట్ పోల్స్‌కు అందని ఫలితాలు

. (మొదటి పేజీ తరువాయి)
బిహార్‌లో 243 స్థానాలకు రెండు దఫాల్లో జరిగిన ఎన్నికల్లో ఈసారి ఎన్డీయేదే విజయం అని దాదాపు అన్ని సర్వే సంస్థలూ తేల్చిచెప్పాయి. అన్ని సర్వేలను పరిగణనలోకి తీసుకుంటే ఎన్డీయేకు కనిష్ఠంగా 130 స్థానాలు గరిష్ఠంగా 167 స్థానాలు వస్తాయని పేర్కొన్నాయి. మహాగఠ్‌బంధన్‌కు కనిష్ఠంగా 70 స్థానాలు, గరిష్ఠంగా 108 స్థానాలు వస్తాయని చెప్పాయి. కానీ, వాస్తవ ఫలితం అందుకు భిన్నంగా వచ్చింది. ఎన్డీయే ఏకంగా 200 స్థానాలు దాటగా.. ఎంజీబీ కేవలం 35 స్థానాల్లోపే పరిమితమైంది. దేశంలో ఏమూల ఎన్నికలు జరిగినా సర్వే సంస్థలు తమ అంచనాలను వెలువరించడం సర్వసాధారణం. చాలాసార్లు వాస్తవ ఫలితాలను అవి ప్రతిఫలిస్తుంటాయి. బిహార్ ఓటర్ల నాడి పట్టుకోవడంలో మాత్రం సర్వే సంస్థలు గతంలోనూ దెబ్బతిన్నాయి. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ–ఆర్జేడీ–కాంగ్రెస్ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్‌కు, ఎన్డీయే మధ్య గట్టి పోటీ ఉంటుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. అందుకు భిన్నంగా 178 స్థానాల్లో మహాగఠ్‌బంధన్ ఘన విజయం సాధించింది. 2020లో ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ విజయాన్ని అన్ని సంస్థలూ అంచనా వేయగా.. జేడీయూ–భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 125 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని నెలకొల్పింది. తాజాగా మరోసారి ఎగ్జిట్ పోల్స్ 'ఎగ్జాక్ట్ రిజల్ట్స్'ను అంచనాలను అందుకోవడంలో విఫలమయ్యాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం15 నవంబర్ 2025

# ఎలికట్ట అంబాభవాని ఆలయంలో ఘనంగా పంచామృతాభిషేకం

## అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గం ఎలికట్ట అంబాభవాని మాత దేవాలయంలో ప్రతి శుక్రవారం జరిగే అభిషేకంలో భాగంగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో అయోధ్యపూర్ తండా గ్రామ వాస్తవ్యులు లింబ్య నాయక్ దంపతులు అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నారం వెంకట్రాంరెడ్డి, బోయినపల్లి ఆంజనేయులు గౌడ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దేవాలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో పంచామృతాలతో అభిషేకం,కుంకుమార్చన,హారతి సహా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింబ్య నాయక్ దంపతులు



స్వయంగా అమ్మవారికి పాలు,పెరుగు,తేనె,గంగాజలం, పంచదారలతో అభిషేకం చేశారు. కమిటీ చైర్మన్ ముత్యాలరాజు మాట్లాడుతూ,
అమ్మవారి ఆశీస్సులతో ఎలికట్ట గ్రామం సుభిక్షంగా ఉండాలని,ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి భక్తుల సహకారం అవసరమని పేర్కొన్నారు. కమిటీ సభ్యుడు నారం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ,ప్రతి శుక్రవారం ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా చేపడుతున్నామని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# షాద్ నగర్ పట్టణంలో కార్తీక కోటి దీపోత్సవం

**చత్రపతి శివాజీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వేద మంత్రచరణలతో వైభవంగా ప్రారంభమైన కార్తిక కోటి దీపోత్సవం**

**శివనామ స్మరణతో మార్మోగిన కోటి దీపోత్సవ ప్రాంగణం - శివయ్యకు విశేష పంచామృతాభిషేకాలు,విశేషంగా హాజరైన భక్తజనం**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కార్తీక మాసం శివకేశవులకు ఎంతో ప్రీతికరం. కార్తీక మాసంలో ప్రతిరోజు ఒక విశేషమే. కార్తీక మాసంలో దీపారాధనకు ఎంతో విశేషం ఉంది. కార్తీక మాసంలో దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి. అదే విధంగా 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తే రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి.

**దివి నుంచి భువికి దిగివచ్చిన కైలాసంగా షాద్ నగర్ పట్టణంలో కార్తీక కోటి దీపోత్సవం**

దివి నుంచి భువికి దిగివచ్చిన కైలాసంగా షాద్ నగర్ పట్టణంలో కార్తీక కోటి దీపోత్సవాన్ని చత్రపతి శివాజీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వేదమంత్రోచ్ఛరణలతో
కార్తిక కోటి దీపోత్సవం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. కోటి దీపోత్సవ ప్రాంగణంలో శివయ్యకు సమస్త చైర్మన్ సింగారం శ్రీనివాస్,ముఖ్య అతిథులుగా బండారి రమేష్,భాస్కర్ యోగి,వీర ధర్మజ పీఠాధిపతులు గౌరయ్య స్వామి, నివాస్,జయా శ్రీకాంత్,జంగయ్య, వెంకటరెడ్డి,నరేందర్, ప్యాంటఅశోక్, వంశి కృష్ణ, శ్రీధర్,మాధవులు,భరత్, టీవీ రంగయ్య,వెంకటకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,మల్లారెడ్డి విశేష పంచామృతాభిషేకాలు చేశారు."శివనామ స్మరణతో మార్మోగిన కోటి దీపోత్సవ ప్రాంగణం"
కోటి దీపోత్సవ ప్రాంగణం శివ మాస్మరణతో మార్మోగింది. ఈ కోటి దీపోత్సవ కార్యక్రమానికి భక్తజనం విశేషంగా హాజరయ్యారు. అనంతరం ఇక దీపాలను వెలిగించి భక్త పారావస్యంతో భక్తులు మునిగితేలారు. దీపపు కాంతులలో దివి నుంచి భువికి దిగివచ్చిన కైలాసంగా షాద్ నగర్ మరింది.

**కార్తీక దీపం విశిష్టత**

"పవిత్ర మాసం" కార్తీక మాసం శివునికి, విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు. ఈ మాసంలో చేసే దానధర్మాలు,పూజలు ఎంతో పుణ్యాన్నిస్తాయి.
"దీపారాధన"ఈ మాసంలో చేసే దీపారాధనలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కార్తీక పౌర్ణమి రోజున 365 ఒత్తులతో దీపం వెలిగించి శివుని పూజించడం శుభప్రదం.
"ఆకాశదీపం"కార్తీక మాసం ప్రారంభం ఆకాశదీపంతోనే జరుగుతుంది. ఇది వెలుగుకు,చీకటిపై విజయానికి సంకేతం.
మహిళల పూజ..మహిళలు ఉదయాన్నే దీపాలు వెలిగించి, దేవతలను పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని నమ్ముతారు"ఆధ్యాత్మిక ప్రాధాన్యత"ఈ సమయంలో సూర్యుడు తుల-వృశ్చిక రాశుల్లో సంచరిస్తే,చంద్రుడు కృత్తిక నక్షత్రంలో ఉంటాడు. ఇది చీకటిని పెంచి, ఆధ్యాత్మిక చింతనకు అనుకూలమైన సమయం. పురాణ కథనం ఒక పురాణ కథనం ప్రకారం,విష్ణువు, బ్రహ్మ దేవుళ్ళలో ఎవరు గొప్పవారు అని వాదించుకున్నప్పుడు శివుడు వారి ముందు ఒక జ్యోతి రూపంలో కనిపించాడని చెబుతారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు విశేషంగా హాజరై స్వామివారి కృపా కటాక్షాలు పొందారు.

# తాగునీటి పంపిణీలో ఇబ్బందులు తలెత్తితే ఉద్యమాలకు సిద్ధం..

**రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలు ఉన్న పంపిణీలో జాప్యం ఎందుకు.. అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం..**

**ప్రజల దాహార్తి తీర్చిన తర్వాతే పరిశ్రమలకు నీటి సరఫరా. -.మూడు నెలలకు ఒకసారి సైతం మంచినీరు రావడం లేదు..**


**అధికారులు తీరు మార్చుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు.. -గ్రామీణ నీటిపారుదల అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్..**

**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రతి రోజు స్వచ్ఛ జలాలు అందించాల్సిన గ్రామీణ నీటిపారుదల విభాగం అధికారులు నీటి పంపిణీ అంశంలో ఘోరంగా విఫలం అవుతున్నారని.. ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాలకు మూడు నెలలకు ఒకసారి మంచినీరు సరఫరా అవుతున్నాయని.. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్ డబ్ల్యూ ఎస్) అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం, లకడారం,ఇస్నాపూర్, పాశమైలారం, క్యాసారం,చిట్కుల్, తెల్లాపూర్ పరిధిలోని పోచారం,ఇంద్రేశం పరిధిలోని బచ్చుగూడ, ఇంద్రేశం,రామేశ్వరం బండ,పెద్దకంజర్ల, చిన్నకంజర్ల,ఐనోలు, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సుల్తాన్పూర్, వడకపల్లి,దాయర తదితర గ్రామాలకు గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సక్రమంగా మంచినీరు పంపిణీ కావడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
మనిషి జీవనానికి అత్యంత కీలకమైన తాగునీటిని అందించడంలో విఫలమైతే ప్రజలు నమ్ముకుని ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు.



సింగూరు,కాళేశ్వరం రిజర్వాయర్లలో మంచినీటి నిల్వలు సరిపడా ఉన్నప్పటికీ పంపిణీ అంశంలో ఎందుకు విఫలమైతున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇదే అంశంపై గతంలోనూ సమీక్ష సమావేశాలు నిర్వహించిన మార్పు రాకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పలు గ్రామాలకు మూడు నెలలకు ఒకసారి మంచి నీరు విడుదల అవుతున్నాయని.. ప్రజలు ఎలా బతకాలని ఆయన ప్రశ్నించారు. పాశమైలారం పారిశ్రామిక వాడకు మాత్రం నిరాటంకంగా మంచినీరు సరఫరా అవుతున్నాయని. ప్రజలకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమకు నీళ్లు అందించడానికి తాము వ్యతిరేకించడం లేదని..ప్రథమ ప్రాధాన్యతగా ప్రజలకు అందించిన తర్వాతనే మిగతా విభాగాలకు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మంచినీటి పంపిణీ అంశంపై నిత్యం గ్రామీణ ప్రాంతాలు, కాలనీల ప్రజల నుండి వందలాది ఫిర్యాదులు తమకు అందుతున్నాయని.. ఇదే పరిస్థితులు కొనసాగితే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాళీ బిందెలతో రహదారుల ఇబ్బందించే పరిస్థితులు తలెత్తకుండా తక్షణమే పంపిణీ అంశంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తనను నేరుగా సంప్రదించాలని. ప్రభుత్వంతోపాటు సిఎస్ఆర్ నిధులు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే జిఎంఆర్ అధికారులకు సూచించారు. రాబోయే వారం రోజులలో పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి..ప్రతి గ్రామానికి నిర్దేశించిన విధంగా మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్,ఈఈ విజయ లక్ష్మి,డీఈలు హరీష్,శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్,ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో కాంగ్రెస్ సంబురాలు



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ మాగంటి సునితపై నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో అంబర్పేట కాంగ్రెస్ అధ్వర్యంలో బాణాసంచాను కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వచ్చేపోయే వాహనదారులకు మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ ప్రసిడెంట్ గడ్డం శ్రీధర్ గౌడ్,టీపీసీసీ స్పోక్స్ పర్సన్ కోటం అనిల్ కుమార్,ఎస్సీ సెల్ జి.సాయికిరణ్,ఏడెల్లి, గడ్డం శశిధర్ గౌడ్, గడ్డం సునిల్,రుద్రగోని రోహన్ గౌడ్,నేమురి సన్నీ,దెవరుప్పల సూర్యప్రకాష్,కోటం రవీందర్,పుట్ట సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్పేటలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
హైదరాబాద్ అంబర్ పేటలోని మహాంకాళి ఆలయం వద్ద ఉన్న బొడ్రాయి(నాభిశిల) ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నవంబర్ 16 ఆదివారం నాడు ఘనంగా చేపడుతున్నట్టు అంబర్ పేట దీవస్థాన సేవా సమితి అధ్యక్షులు వై.శంకర్ గౌడ్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు బొడ్రాయి అలంకరణ, 10గంటలకు జ్యోతి ప్రజ్వలన,11:30 చంద్రపీటం,12:30 జమిడిక నాదాలతో ఆరాధన,2గంటలకు నవదాన్యాలతో రాసి పోయుట,3 గంటలకు బలిహారం,సాయంత్రం 4 గంటలకు పోతరాజు వేషధారణంతో గావు పట్టు కార్యక్రమం తదుపరి మంగళహారతుల కార్యక్రమం,4:30 భక్తులు బోనాలు, ఒడిబియ్యం సమర్పించడం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంత్ రావ్ రానున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్(మాజీ కార్పొరేటర్),మాజీ చైర్మన్ కె.దుర్గాప్రసాద్ రెడ్డి, (మాజీ అధ్యక్షులు),గడ్డం లక్ష్మణ్(వైస్ చైర్మన్), పంజాల గిరిధర్ గౌడ్(ఫైనాన్స్ కమిటి కన్వీనర్),అధ్యక్షులు వై.శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వహణ కార్యదర్శి దోమకొండ కిషోర్,కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# డా.రచ్చ యాదగిరికి జీవన సాఫల్య పురస్కారం



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** తెలుగు సాహిత్య కళా పీఠం15వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంతర్జాతీయ పాత్రికేయులు ఎస్.వెంకటనారాయణ, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, ఏనుగుల నర్సింహారెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంచాలకులు చేతుల మీదుగా డాక్టర్ రచ్చ యాదగిరికి జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఆధ్యాత్మికంగా వైద్యరంగంలో కవిగా, రచయితగా విశేషాసేవలకుగాను రవీంద్ర భారతీలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. తెలుగు సాహిత్య కళా పీఠం కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవదాసు, అధ్యక్షులు ఈటల సమ్మన్న,సిహెచ్ రవి కిరణ్,పట్టాల అశోక్ తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించి మెమెంటోను రచ్చ యాదగిరి,లక్ష్మీ బాయి దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా రచ్చ యాదగిరి మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంపై మరింత బాధ్యత పెంచిందని నన్ను గుర్తించి ఈ పురస్కారం ఇచ్చిన తెలుగు సాహిత్య కళా పీఠానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపల్ల సత్తిరెడ్డి, కుర్మిల్ల నరసింహగౌడ్,బైసా దేవదాస్,వేలూరు రామారావు,నల్ల ఉపేందర్,తడక యాదగిరి,పుట్టా పాండు రంగయ్య, తుమ్మ సత్యనారాయణ, చిక్కా శంకర్, బతుకమ్మ రాజశేఖర్, రచ్చ అంజయ్య, వంగరి చంద్రకళ,రచ్చ సురేష్,రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 25 కోట్ల ఇన్సూరెన్స్ మోసాన్ని బయటపెట్టిన బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్

**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ (గతంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్),కల్పించిన థర్డ్-పార్టీ పరిహారం క్లెయిమ్ ఆధారంగా రూ. 25 కోట్ల మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మోసాన్ని విజయవంతంగా బయటపెట్టింది. భుజ్లోని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ఎంఎసిటి)కు సమర్పించిన తప్పుడు ఎఫ్ఎఆర్,తప్పుదోవ పట్టించే డాక్యుమెంటేషన్ ద్వారా ఈ మోసం జరిగిందనీ పేర్కొంది. ఈ కేసు సనంద్ పోలీస్ స్టేషన్లో భారత శిక్షాస్మృతి, మోటారు వాహనాల చట్టం కింద నమోదైన ఎఫ్ఎఆర్ నుండి అయిందని పేర్కొంది. మహీంద్రా జైలో కారు నడుపుతున్నప్పుడు అకస్మాత్తుగా రోడ్డుపై ఒక కుక్క కనిపించిందని,దీంతో వాహనం బోల్తా పడిందని ఆరోపించిన డ్రైవర్ ఫిర్యాదు చేశారు. తన పక్కన కూర్చున్న సహ డ్రైవర్కు తీవ్ర గాయాలు అయ్యాయని,సనంద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు ప్రకటించారని ఆయన ఆరోపించారు.

# తుడుందెబ్బ మండల అధ్యక్షునిగా తొర్రెం సంతోష్

## ప్రధాన కార్యదర్శి గా చాప లక్ష్మణ్ ఏకగ్రీవం



**ప్రజావినికిడి,(వాజేడు): నవంబర్15,** వాజేడు మండలం కోయవీరపురం లో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుందెబ్బ" మండల ప్రధాన కార్యదర్శి తొర్రెం సంతోష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,వాజేడు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.తుడుందెబ్బ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా తొర్రెం సంతోష్, ప్రధాన కార్యదర్శిగా చాప లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి పాయం జానకి రమణ,ములుగు జిల్లా అధ్యక్షులు చంద మహేష్ ముఖ్య అతిధిగా హజరైయ్యి నూతన మండల కమిటీని నియ్యమించారు. ఉపాధ్యక్షులుగా సోడి సారబాబు పుణెం యాదగిరి వాసం సంతోష్ పుణెం శ్రీనివాస రావు సహాయ కార్యదర్శులుగా కుర్సం మనోజ్ కుమార్ బోదెబోయిన శ్రీనాథ్ బోదేబోయిన సృజన్ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కబ్బాక శ్రావణ్ కుమార్, పాయం జనకిరామణ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పరిరక్షణ,భూ హక్కులు,అటవీ హక్కులు విద్యా అవకాశాల సాధన కోసం కమిటీ బలంగా పనిచేయాలి.కొత్త కమిటీ బాధ్యతతో పనిచేసి ఆదివాసీ ప్రజల హక్కుల సాధనలో ముందుండాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వర రావు,మండల నాయకులు,మహిళా నాయకులు, యువకులు, పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం





**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్15,** జగన్నాదపురం ఎంపియుపిఎస్ స్కూల్ లో పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశం లో విద్యార్థుల ప్రగతి ని పేరంట్స్ సమక్షంలో ప్రతి విద్యార్థి ప్రగతి వారి పేరెంట్స్ ముందు చూపించటం అలాగే పిల్లలకు ఇంగ్లీష్, తెలుగు,పదాలు రాయించటం జరిగింది ఈ కార్యక్రమం లో తక్కువ సమయం లో ఎక్కువ పదాలు రాసిన విద్యార్థుల కు పేరంట్స్ సమక్షంలో బహుమతులు అందజేశారు బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశ మొదటి ప్రధాని అయిన జవహర్ లాల్ నెహ్రూకి పూలమాలు వేశారు.ఈ సందర్బంగా విద్యార్థిని విద్యార్థులకు సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్ నిర్వహించగా సబ్జెక్టుల వారిగా మొదటి బహుమతి బాక్సులు రెండవ బహుమతిగా గ్లాసులు బహుమతులు మండల విద్యా శాఖ అధికారి తేజవత్ వెంకటశ్వరావు ఎచ్ఎం భాలాజీ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లేగల నాగరాణి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ అద్భుత విజయం

## ఫలించిన సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** **జూ**బ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ మహిళా నాయకురాలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆమె హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న టిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నూటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని రేవంత్ రెడ్డి వ్యూహం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# లైన్స్ క్లబ్ కిడ్స్ వేర్ అండ్ స్టూడియో ప్రారంభోత్సవం



**ప్రజావికిడి,(ఎల్బీనగర్):**గురువారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 1 లో నూతన లైన్స్ క్లబ్ కిడ్స్ వేర్ అండ్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారుల%శ్రీ% పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యజమానులు బూడిద సాయి కృష్ణ, బోలుసాని నిఖిల్ కుమార్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్,చిన్న యాదవ్,వినీల్,దిలీప్ తదితరులు ఉన్నారు.

# విద్యావేత్త కోమటిరెడ్డి మంజులరాణి సంస్మరణ సభ

## విద్యారంగానికి తీరని లోటు.. -మంజులరాణి చిత్రపటానికి పలువురు వక్తల నివాళులు..



**ప్రజావినికిడి,(హైద్రాబాద్):** ప్రముఖ విద్యావేత్త, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి కోమటిరెడ్డి మంజులరాణి ఆకస్మిక మరణం విద్యారంగానికి తీరని లోటు అని తెలంగాణ గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు.తెలంగాణ స్టడీ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం దిల్సుఖ్‌నగర్‌లోని లోటస్ ల్యాప్ స్కూల్ ఆడిటోరియంలో మంజులరాణి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టడీ ఫోరం అధ్యక్షులు ఎన్. శ్రీనివాస చారి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వికాసమితి ప్రధాన కార్యదర్శి రాజమహేందర్ రెడ్డి, స్టడీ ఫోరం ఉపాధ్యక్షులు టి. సత్యనారాయణ, అలాగే లోటస్ ల్యాప్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొని మంజులరాణి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఏ. శ్రీధర్ మాట్లాడుతూ, మంజులరాణి ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త..ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకురాలిగా, ప్రైవేట్ రంగంలో లోటస్ ల్యాప్ స్కూల్స్ డైరెక్టర్‌గా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. బహుశా భగవంతుడు ఆమె సత్కార్యాలను స్వర్గంలో కొనసాగించాలని కోరుకున్నాడేమో,అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆమె కలల్ని సాకారం చేయడానికి కృషి చేయాలని,ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. జీవితంలో ఎంత సంపాదించినా ప్రజల మనసులు గెలుచుకోవడం కంటే గొప్ప ధనం లేదు..అదే నిజమైన సంపద. ఆ ధనాన్ని నాకు అందించింది మంజులరాణి అని భావోద్వేగంతో అన్నారు.తన వ్యక్తిగత,వృత్తి జీవితాల్లో మంజులరాణి పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొంటూ,ఆమె లేని లోటు ఎప్పటికీ భర్తీ కానిది.ఆమె ఆత్మ, ఆలోచనలు,స్ఫూర్తి మా ప్రతి అడుగును నడిపిస్తాయి. భవిష్యత్తులో లోటస్ ల్యాప్ స్కూల్స్ సాధించే ప్రతి విజయానికి మూలం ఆమె స్ఫూర్తే అని తెలిపారు. ఇందుకు ముందు స్టడీ ఫోరం అధ్యక్షులు ఎన్. శ్రీనివాస చారి మాట్లాడుతూ,మంజులరాణి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ విద్యా అభివృద్ధి కోసం కృషి చేయడం ఆపలేదు.గోపాల్ రెడ్డికి వెన్నుదన్నుగా నిలిచి సంస్థ ఎదుగుదలకు తోడ్పడ్డారు.అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అర్రోజు శ్రీనివాస్, రాజమహేందర్ రెడ్డి, సత్యనారాయణ, లక్ష్మయ్య,శ్రీరాములు, రంగారెడ్డి, మధునాచారి, వేణుగోపాల్,రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు మంజులరాణి కి ఘనంగా నివాళులు అర్పించినందుకు హాజరైన ప్రతిఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో కల్వకుంట్ల కుటుంబం పచ్చి రౌడీలు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇది బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ,జూబ్లీహిల్స్ ప్రజల చక్కని తీర్పు

బిఆర్ఎస్ కు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ రెండు చెంప దెబ్బలు గట్టిగా తగిలాయ్

గ్రామాల్లో ప్రజలు ఇచ్చే తీర్పుకు మూడో చెంప దెబ్బ తప్పదు

షాద్ నగర్ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు సంబరాలు

ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..

మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల కుటుంబ నాయకుల అహంకారానికి చెంపపెట్టు లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు.ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది కల్వకుంట్ల కుటుంబానికి చెంపపెట్టు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సోయి లేకుండా బాధ్యతగా మాట్లాడకుండా నవీన్ యాదవ్ ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారని ఈ గెలుపు దీనికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణలో పచ్చి రౌడీలు గుండాలు కల్వకుంట్ల ఫ్యామిలీ అని అన్నారు.వాళ్లు దారుణాలు దౌర్జన్యాలు తెలంగాణ ప్రజలకు తెలియనిది కాదని అన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చక్కని తీర్పు ఇచ్చారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబమే ఆలీబాబా 40 దొంగలు అని అన్నారు.

**రాజకీయ విలువలు దిగజార్చారు..**

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని ఎమ్మెల్యే శంకర్ మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సంగతి మరిచి నోటికి హద్దు పద్దు లేకుండా విమర్శలు గుప్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎంతో విజ్ఞులని ఏ సమయంలో ఎలా స్పందించాలో వారికి తెలుసని అందుకే ఎవరికి ఎక్కడ కరువు కాల్చి వాత పెట్టాలో అక్కడ పెట్టారని అన్నారు. కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని ఇక ఇది కంటిన్యూ అవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అయ్యాక బిఆర్ఎస్ పార్టీకి మొదటి చెంపదెబ్బ కంటోన్మెంట్ ద్వారా తగిలిందని రెండవ చెంప దెబ్బ జూబ్లీహిల్స్ కొట్టిందని ఇక మూడో చెంప దెబ్బ గ్రామాల్లో ప్రజలు స్థానిక రూపంలో కుట్టబోతున్నారని ఎమ్మెల్యే శంకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపు చారిత్రాత్మకమని పేరుకే సంపన్నులు ఉంటారని చెబుతారని కానీ ఇక్కడ మొత్తం పేద ప్రజలే ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన ప్రజలకు కోటి దండాలు పాదాభివందనాలు అంటూ శంకర్ తెలిపారు.

**ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..**

తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం చేసిన ఆర్థిక దోపిడీ దౌర్జన్యాలు అక్రమాలపై జైలు శిక్ష తప్పదని ముందుగా ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పి ఆ తర్వాత చివర కొరకు జైలు చిప్పకూడు తప్పదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబానికి జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గర పడ్డాయని అంతకంటే ముందు ప్రజాక్షేత్రంలో శిక్షించి ఆ తర్వాత చట్టం తన పని తాను చేసుకోబోతుందని శంకర్ సూచనప్రాయంగా తెలిపారు. అహంకారంతో విర్రవీగుతూ గత పదేళ్లలో ఎన్నో కుంభకోణాలు చేశారని ఆరోపించారు. చేసిన పాపానికి శిక్ష అనుభవించక తప్పదని అన్ని దశలవారీగా జరుగుతాయని శంకర్ అన్నారు.

**మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే**

షాద్ నగర్ మీడియా సమావేశం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ప్రతినిధులకు సంతోషంతో స్వీట్లు తినిపించారు. జూబ్లీహిల్స్ గెలుపు సందర్భంగా ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కూడా



ఎంతో గొప్పదని వారు అనేక విషయాలు జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా ప్రజలకు వివరించారని అందుకే మీడియా కూడా ఈ సంతోషంలో భాగస్వాములే అంటూ ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధులకు స్వీట్లు తినిపించారు.

**ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో సంబరాలు**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ సంబరాలు జరిపారు. బ్యాండ్ బాజాలతో స్వీట్ల పంపిణీ తో కార్యాలయాన్ని హోరెత్తించారు. ఎమ్మెల్యే శంకర్ ను కాసేపు పైకి ఎత్తుకొని కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండాను. రెపరెపలాడించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ రఘునాయక్ చెన్నయ్య విశ్వం బాలరాజ్ గౌడ్ అగ్గనూర్ బస్వం శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం శ్రీను నాయక్ పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం,జంగారి రవి,మహమ్మద్ ఇబ్రహీం,బాబా, వీర్లపల్లి అన్వర్,జంగా నరసింహా యాదవ్,సుదర్శన్ గౌడ్,జివిఎస్ శీను నాయక్,గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# 60 లక్షల రూపాయలతో ఇంద్రేశం రహదారి మరమ్మతులు

## అతి త్వరలో పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ.. నిర్మాణం..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**ప్రజావినికిడి,(పటాన్చెరు):** పటాన్చెరు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా పెద్ద కంజర్ల వరకు గల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అతి త్వరలో హెచ్ఎండిఏ ద్వారా రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

గురువారం పటాన్చెరు పరిధిలోని ఓఆర్ సర్వీస్ రోడ్డు నుండి ఇంద్రేశం మీదుగా పెందకంజర్ల వరకు 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బీటీ ప్యాచ్ వర్క్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు.రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల,ఐనోలు, బచ్చు గూడెం, పోచారం తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియోగిస్తారని తెలిపారు.గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి వరమ్మత్తులు చేపట్టారని.ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రహదారి విస్తరణ పనులు సైతం ప్రారంభిస్తామని తెలిపారు.ప్రస్తుతానికి 20 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో బీటీ ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

# మన జీవితంలో బాల్యదశ అద్భుతమైంది.

## బాల్యం భగవంతుడు ఇచ్చిన వరమనే చెప్పాలి

### :డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**ప్రజావినికిడి,(కొత్తపేట):** మన జీవితంలో బాల్య దశ అద్భుతమైనది,బాల్యం భగవంతుడిచ్చిన వరం అని,పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మన జవహరల్ లాల్ నెహ్రూ పుట్టినరోజు అయిన నవంబర్ 14న దేశమంతా బాలల దినోత్సవం (చిల్డ్రన్స్ డే)వేడుకగా నిర్వహించుకుంటారు. నెహ్రూకు పిల్లలంతో అనుబంధం ఎక్కువ. ఆయన ఎక్కడికి వెళ్లినా..ఆయన కళ్లు వెతికేది పిల్లల కోసమే. అందుకే నెహ్రూకు 'చాచా నెహ్రూ' అనే పేరు వచ్చింది.బాల్యంలో మంచి అలవాట్లు అలవడితేనే.. పెద్దయ్యాక మంచి లక్ష్యాలను సాధించగలరు.ఈ ప్రపంచంలో అత్యంత విలువైనది పిల్లల ముఖంలో చిరునవ్వు. ప్రపంచంలోని ప్రతి బిడ్డకు హ్యాపీ చిల్డ్రన్స్ డే

# విద్యార్థి సంఘాలకు ఎమ్మెల్యే బెదిరింపులు.!

## మీరేమైనా ఎమ్మెల్యేలా..? మంత్రులా..? అంటూ విద్యార్థి సంఘాలను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే..!

### ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ కు ఎమ్మెల్యే హెచ్చరింపు..



**ప్రజావినికిడి,(పరిగి):** విద్యార్థి సంఘాల నాయకులు మరోసారి హాస్టళ్ళలోకి వెళ్తే మీపై కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తానంటూ విద్యార్థి సంఘం నాయకుడు ఆకాష్ నాయక్ కు పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియా ద్వారా తెలిపాడు.గత వారం కిందట వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలం బండ్లవెలికిచర్ల వద్ద ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేయడానికి వెళ్లగా మీరేమన్నా ఎమ్మెల్యేలా, మంత్రులా అంటూ ప్రశ్నించడంతో పాటు మీపై కేసులు పెట్టి లోపల వేయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు.ఇందులో భాగంగా స్థానికంగా ఉన్న పోలీసులకు చెప్పినట్లు అన్నారు.ఈ సందర్బంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ,విద్యార్థుల సమస్యల పై మాట్లాడితే కేసులు పెడ్తారా అంటూ ప్రశ్నించారు. ప్రజాప్రభుత్వం అంటున్న ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి, సమస్యల గురించి వినతిపత్రం అందజేయడానికి వెళ్లిన మాపై ఒక ఎమ్మెల్యే ఇలా హెచ్చరికలు చేయడామేనా అంటూ మండిపడ్డారు.ప్రజా పాలన అంటే కేసులు పెట్టడమేనా? అంటూన్నారు. బెదిరింపులకు పాల్పడిన పరిగి ఎమ్మెల్యే పై ప్రభుత్వం అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీహార్ గెలుపు స్పూర్తితో తెలంగాణలో అధికారం దిశగా పనిచేద్దాం

## బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**బీహార్ ఎన్నికల గెలుపు స్పూర్తితో తెలంగాణలో అధికారం కోసం సమిష్టిగా పని చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు బీహార్ ప్రజలను ఎంతో ఆకర్షించాయని,డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే బీహార్ అభివృద్ధి సాధ్యమని భావించిన ప్రజలు ఎన్డీఏ కూటమికి 190 కి పైగా స్థానాలను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. నరేంద్ర మోడీ పనితీరు,నితీష్ కుమార్ పట్ల విశ్వాసం బీహార్ ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలిపారని అన్నారు.అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో ఒకే తరహా ప్రభుత్వం ఉన్నట్లయితే అభివృద్ధి సాధ్యమని,రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా నాయకులు,కార్యకర్తల సమష్టి కృషిచేత డబుల్ ఇంజన్ సర్కార్ తెచ్చుకుని తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్,మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, గణేష్ నాయక్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ

## జూబ్లీహిల్స్ ప్రజల చక్కని తీర్పు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**బిఆర్ఎస్ కు కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ రెండు చెంప దెబ్బలు గట్టిగా తగిలాయ్**

**గ్రామాల్లో ప్రజలు ఇచ్చే తీర్పుకు మూడో చెంప దెబ్బ తప్పదు**

**షాద్ నగర్ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు సంబరాలు**

**ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..**

**మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి కల్వకుంట్ల కుటుంబ నాయకుల అహంకారానికి చెంపపెట్టు లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడారు.ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది కల్వకుంట్ల కుటుంబానికి చెంపపెట్టు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సోయి లేకుండా బాధ్యతగా మాట్లాడకుండా నవీన్ యాదవ్ ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారని ఈ గెలుపు దీనికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణలో పచ్చి రౌడీలు గుండాలు కల్వకుంట్ల ఫ్యామిలీ అని అన్నారు.వాళ్ల దారుణాలు దౌర్జన్యాలు తెలంగాణ ప్రజలకు తెలియనిది కాదని అన్నారు. ప్రజలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చక్కని తీర్పు ఇచ్చారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబమే ఆలీబాబా 40 దొంగలు అని అన్నారు.

**రాజకీయ విలువలు దిగజార్చారు..**

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని ఎమ్మెల్యే శంకర్ మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నామన్న సంగతి మరిచి నోటికి హద్దు పద్దు లేకుండా విమర్శలు గుప్పించారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఎంతో విజ్ఞులని ఏ సమయంలో ఎలా స్పందించాలో వారికి తెలుసని అందుకే ఎవరికి ఎక్కడ కరువు కాల్చి వాత పెట్టాలో అక్కడ పెట్టారని అన్నారు. కెసిఆర్ ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని ఇక ఇది కంటిన్యూ అవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అయ్యాక బిఆర్ఎస్ పార్టీకి మొదటి చెంపదెబ్బ కంటోన్మెంట్ ద్వారా తగిలిందని రెండవ చెంప దెబ్బ జూబ్లీహిల్స్ కొట్టిందని ఇక మూడో చెంప దెబ్బ గ్రామాల్లో ప్రజలు స్థానిక రూపంలో కుట్టబోతున్నారని ఎమ్మెల్యే శంకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపు చారిత్రాత్మకమని పేరుకే సంపన్నులు ఉంటారని చెబుతారని కానీ ఇక్కడ మొత్తం పేద ప్రజలే ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన ప్రజలకు కోటి దండాలు పాదాభివందనాలు అంటూ శంకర్ తెలిపారు.

**ముందు ప్రజాక్షేత్రంలో.. ఆ తర్వాత జైలుకు ఖాయం..**

తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం చేసిన ఆర్థిక దోపిడీ దౌర్జన్యాలు అక్రమాలపై జైలు శిక్ష తప్పదని ముందుగా ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పి ఆ తర్వాత చివర కొరకు జైలు చిప్పకూడు తప్పదని ఎమ్మెల్యే శంకర్ హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబానికి జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గర పడ్డాయని అంతకంటే ముందు ప్రజాక్షేత్రంలో శిక్షించి ఆ తర్వాత చట్టం తన పని తాను చేసుకోబోతుందని శంకర్ సూచనప్యాయంగా తెలిపారు. అహంకారంతో విర్రవీగుతూ గత పదేళ్లలో ఎన్నో కుంభకోణాలు చేశారని ఆరోపించారు. చేసిన పాపానికి శిక్ష అనుభవించక తప్పదని అన్ని దశలవారీగా జరుగుతాయని శంకర్ అన్నారు.

**మీడియాకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే**






షాద్ నగర్ మీడియా సమావేశం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ప్రతినిధులకు సంతోషంతో స్వీట్లు తినిపించారు. జూబ్లీహిల్స్ గెలుపు సందర్భంగా ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కూడా ఎంతో గొప్పదని వారు అనేక విషయాలు జూబ్లీహిల్స్ ఎన్నికల ద్వారా ప్రజలకు వివరించారని అందుకే మీడియా కూడా ఈ సంతోషంలో భాగస్వాములే అంటూ ఎమ్మెల్యే శంకర్ మీడియా ప్రతినిధులకు స్వీట్లు తినిపించారు.

**ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో సంబరాలు**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ సంబరాలు జరిపారు. బ్యాండ్ బాజాలతో స్వీట్ల పంపిణీ తో కార్యాలయాన్ని హోరెత్తించారు. ఎమ్మెల్యే శంకర్ ను కాసేపు పైకి ఎత్తుకొని కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండాను. రెపరెపలాడించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ రఘునాయక్ చెన్నయ్య విశ్వం బాలరాజ్ గౌడ్ అగ్గనూర్ బస్వం శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం శ్రీను నాయక్ పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం,జంగారి రవి,మహమ్మద్ ఇబ్రహీం,బాబా, వీర్లపల్లి అన్వర్,జంగా నరసింహా యాదవ్,సుదర్శన్ గౌడ్,జివిఎస్ శీను నాయక్,గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయుజింగ్ ఆయుర్వేదిక్ క్లినిక్ సెమినార్ ఘనంగా నిర్వహణ





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆయుర్వేదిక్ ఆయుజింగ్, సీఎం డి బండారు వెంకన్నబాబు, మాట్లాడుతూ,ఆరోగ్యమే మహా భాగ్యం ఆరోగ్యంగా ఉన్న వారు కోట్లతో సమానం,పేద వారికి,అందుబాటు లో లేని ప్రస్తుత "కార్పొరేట్, వైద్యం" అతి తక్కువ ఖర్చుల తో,పేద మధ్య తరగతి,ఉన్నత వర్గాల, వారందరికీ,అందుబాటులో,ఉండే చక్కటి, వైద్యం మా ప్రత్యేకత, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా,ఉంటుందని, ధీమా,వ్యక్తపరిచారు, ప్రతి మనిషికి ఏదో ఒక అనారోగ్య, కారణానికి గురై ఉంటారు. వారందరికీ, అందుబాటులో ఉండే "ఆయుజింగు" ఆయుర్వేదిక్ క్లినిక్ ఈ కార్యక్రమంలో, ఓరుగంటి వంశీ డైరెక్టర్, పశుమర్తి,మల్లికార్జున్ వీరంకి వెంకటేశ్వర్లు, లీడర్లు టివి నారాయణ,ఎస్ నాగరాజు,సత్తిరాజు, సైదమ్మ,డి.లక్ష్మి, రజాక్ శైలజ,వి. వెంకటేష్,వేముల కొండల్ గౌడ్,సుమారు 100 మంది పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది

## :ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత కుమారుడు పవన్ తేజ కు 1,15,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్.బి.నగరకి సుదీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ నందు నివాసం ఉండే చెరుకు శ్రీనివాసులు గారు కడుపునొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,15,000(ఒక లక్ష పదిహేను వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

## వరుస పరాజయాలు మూటకట్టుకున్న పార్టీ

## బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్

## ఫలితాల వెల్లడితో రాహుల్ ..ఎకడ అంటూ నెటిజన్ల ప్రశ్న



న్యూఢిల్లీ,,**నవంబర్ 14ప్రజావినికిడి,**
బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్‌ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనాలకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ..?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్వీని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే' అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం.

ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తాజా ఫలితాల్లో వెనుకంజలో ఉండటం ఆ పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. ఈ ఎన్నికల్లో తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 61 స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.

# బీహార్‌లో అడ్రస్ లేని ప్రశాంత్ కిశోర్

## వ్యూహకర్తకే షాకిచ్చిన సొంత రాష్ట్రం



పాట్నా, **ననవంబర్ 14ప్రజావినికిడి,** పీకే అంటే ప్రశాంత్ కిషోర్.. పేరు తెలియని వారు దేశంలో ఉండరేమో. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్ తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీ ని స్థాపించారు. తొలిసారి స్వరాష్ట్రం బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు సరికదా సింగిల్ డిజిట్ కూడా అనుమానంగానే ఉంది. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టా÷-గ్గ÷ట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.


# నియోజకవర్గం ప్రజల వెన్నంటే ఉంటా

## విజయం అందించిన ప్రజలకు నవీన్ కృతజ్ఞతలు

హైదరాబాద్, **నవంబర్ 14ప్రజావినికిడి,** నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయనని జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నవీన్ యాదవ్ శుక్రవారం యూసుఫ్‌గూడలో విలేకర్లతో మాట్లాడుతూ.. అధిక బ్జడెట్ తీసుకువచ్చి.. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. భారీ మెజార్టీతో తనను జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలుపించినందుకు ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో కష్టపడి జూబ్లీహిల్స్ కార్యకర్తలు తనను గెలిపించుకున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని పేర్కొన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన సమయంలో కక్ష పూరిత రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. కానీ తాను అలాంటి రాజకీయాలు చెయ్యనన్నారు. అందరితో కలుపుకొని వెళ్లి.. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మన ప్రాంత సమస్యలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. తనను, తన కుటుంబం వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తూ ఓట్లు అడిగారని.. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టిగా సమాధానం ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. రిగ్గింగ్, దౌర్జన్యం అనేవి తప్పుడు మాటలని నవీన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మరోవైపు.. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ దౌర్జన్యాలు, రిగ్గింగ్ వల్లే ఆ పార్టీ అభ్యర్థికి ఈ విజయం సొంతమైందంటూ విమర్శించింది. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్ పై విధంగా స్పందించారు.

# ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక

## ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత




శ్రీనగర్, **ననవంబర్ 14ప్రజావినికిడి,**ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో బాబు రోల్ మోడల్

## హైదరాబాద్‌ను గ్లోబన్ ఐటి కేంద్రంగా తీర్చి దిద్దారు

## మోడీ నేతృత్వంలో అర్థికాభివృద్ధి భారత్ దూకుడు

## విశాఖ సిఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



విశాఖపట్నం, **పజావినికిడి,** అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారురు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు .30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారన్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు.

గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయన్నారు. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అంటూ ఉపరాష్ట్రపతి అందరికీ పిలుపునిచ్చారు. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుందని పేర్కొన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుందని.. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది అని అన్నారు. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు.

# పవన్ దూకుడు.. ఫలితం త్వరలోనే..!

**నవంబర్ 14ప్రజావినికిడి,**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పలు అంశాలపై నిశితంగా దృష్టి పెడుతున్నారు. తన శాఖలకు సంబంధించే కాకుండా.. తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ శాఖలకు సంబంధించి కూడా ఆయన పర్యవేక్షణ చేస్తున్నారు. ఆయా శాఖల్లో జరుగుతున్న పరిణామాలు.. వెలుగు చూస్తున్న అక్రమాలపై పవన్ ఓ కన్నేస్తున్నారు. ఈ క్రమంలోనే బియ్యం అక్రమ రవాణా సహా.. అటవీ సంపద అక్ర మాలు.. పంచాయతీ నిధులు వంటివాటిపై దృష్టి పెట్టారు. గతంలో బియ్యం అక్రమ రవాణాపై పవన్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం తరలి పోకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అదేసమయంలో రేషన్ మాఫియా పై ఉక్కుపాదం మోపుతున్నట్టు కూడా



ప్రకటించారు. ఇక, ఇప్పుడు అటవీ సంపద, భూములు, ముఖ్యంగా ఎర్రచందనం వంటి వాటిని సీరియస్‌గా తీసుకున్నారు. అయితే.. ఇక్కడే పలు సందేహాలు తెరమీదికి వస్తున్నాయి. పవన్ ఇప్పటి వరకు ఆగ్రవేశాలు ప్రదర్శించినా.. వాటి లో రిజల్ట్ మాత్రం కనిపించలేదు. ఇప్పుడు జరుగుతున్న చర్చ. తాజాగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కార్నర్ చేస్తున్నారన్న వాదన వైసీపీ నుంచి వినిపిస్తున్న నేపథ్యంలో పవన్ ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు.. ఇచ్చిన ఆదేశాలతో ఏమేరకు సక్సెస్ అయ్యారన్నది ప్రశ్న. అయితే..గతంలో సోషల్ మీడియాపై ఉక్కుపాదం మోపి.. పోసాని కృష్ణ మురళి సహా అనేక మందిని లైన్‌లోకి తీసుకువచ్చినట్టే.. ఇప్పుడు కూడా అదే తరహాలో అక్రమార్కు లకు చెక్ పెడతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. అదేవిధంగా రేషన్ అక్రమాలకు సంబంధించిమాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా అప్పట్లో చ ర్యలు తీసుకున్నారు. దీంతో కృష్ణాజిల్లాలో అక్రమాలు దారిలో పడ్డాయి. ఇలానే ఇప్పుడు దృష్టి పెట్టిన సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇతర నేతల మాదిరిగా పవన్ తొందర పడే మనస్తత్వం లేదని. ముందుగా అధ్యయనం చేసి.. నెమ్మదిగా కార్యాచరణను ప్రారంభిస్తారని అంటున్నారు. చివరకు అక్రమార్కులకు చుక్కలు చూపించడం ఖాయమని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

# దోహాలో వైభవ్ సూర్యవంశీ ఊచకోత




టీమ్ ఇండియా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ స్థాయిలో తన సత్తా చాటుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ టోర్నమెంట్‌లో వైభవ్ అద్భుత ప్రదర్శన చేశాడు. లీగ్ మ్యాచ్‌లో భాగంగా జరిగిన పోరులో సంచలన శతకం నమోదు చేసి, భారత క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో అఫ్ఘానిస్థాన్ 'ఏ' జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ మార్కును చేరుకున్నాడు. ఈ సెంచరీ టీ20 క్రికెట్‌లో భారతీయ ఆటగాడు సాధించిన సంయుక్త రెండో వేగవంతమైన శతకంగా నమోదైంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టోర్నమెంట్‌లో, భారత్ తరపున అత్యంత వేగవంతమైన సెంచరీల జాబితాలో వైభవ్ స్థానం సంపాదించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్‌లో యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఎ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 9 సిక్సర్లు బాదాడు. కేవలం 17 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఆ తర్వాత 15 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. మరో ఓపెనర్ ప్రియాంష్ ఆర్య 6 బంతుల్లో 10 పరుగులు చేసి అవుట్ కావడంతో ఇండియా ఎ జట్టు తొలి వికెట్ త్వరగానే పడిపోయింది. ఇంతలో, వైభవ్ తన పోరాటం ఏమాత్రం ఆపలేదు. మరో ఎండ్‌లో నమన్ ధీర్ కూడా అతనికి మద్దతు ఇచ్చాడు. అతను కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు.ప్రియాంష్ ఆర్య రూపంలో ఇండియా ఎ జట్టు తొలి వికెట్‌ను కేవలం 16 పరుగుల వద్ద కోల్పోయింది. ఈలోగా, వైభవ్ సూర్యవంశీ 300 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తున్నాడు. కేవలం 10 ఓవర్లలోనే భారత్ 150 పరుగుల మార్కును దాటింది. వైభవ్ సెంచరీ చేరుకునే సమయానికి, అతను కేవలం 7 డాట్ బాల్స్ మాత్రమే ఎదుర్కొన్నాడు. లేకపోతే, అతను ప్రతి బంతిని ఫోర్ లేదా సిక్స్ కొట్టేవాడని అనిపించింది. చాలా వరకు, అతను ఈ మిషన్‌లో విజయం సాధించాడు. అవతలి చివరలో నిలబడి ఉన్న నమన్ ధీర్ దానిని పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు.వైభవ్ కేవలం 42 బంతుల్లోనే 144 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 11 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఒక బ్యాట్స్‌మన్ తన ఇన్నింగ్స్‌లో ఎక్కువ సిక్సర్లు, తక్కువ ఫోర్లు బాదడం చూడటం చాలా అరుదు. అతని స్ట్రైక్ రేట్ 342.86గా ఉంది. నమన్ ధీర్ 23 బంతుల్లో 34 పరుగులు చేశాడు.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ నుంచి

# బుమ్రా ఔట్..

కోల్‌కతాలో మొదలైన తొలి టెస్ట్‌లో తొలిరోజు ముగియకుండానే సౌతాఫ్రికా జట్టు 159 పరుగులకు ఆలౌట్ అయింది. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లతో చెలరేగడంతో సౌతాఫ్రికా జట్టు ఏ దరశలోను కోలుకోలేదు. అయితే, టెస్ట్ సిరీస్ తర్వాత వన్డే సిరీస్ మొదలుకానుంది. ఈ సిరీస్ నుంచి బుమ్రా తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సిరీస్‌లో పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడే అవకాశం లేదని తెలుస్తోంది. అతని వర్క్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ వన్డే సిరీస్ నుంచి అతనికి విశ్రాంతి ఇవ్వాలని జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు యోచిస్తున్నట్లు సమాచారం. టీమిండియా స్టార్ పేసర్ అయిన బుమ్రా గత కొంతకాలంగా గాయాల నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చారు. ప్రస్తుతం భారత్ ముందు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో భాగమైన ముఖ్యమైన టెస్ట్ సిరీస్‌లు, ఆ తరువాత ప్రధాన టోర్నమెంట్‌లు ఉండడంతో, అతని ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నిరంతరంగా క్రికెట్ ఆడడం వల్ల గాయాలు తిరగబెట్టే ప్రమాదం ఉన్నందున, సుదీర్ఘ ఫార్మాట్‌పై దృష్టి సారించేందుకు బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విరామం ఇవ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది.ముందుగా టెస్ట్ సిరీస్‌లో ఆడి, ఆ వెంటనే వన్డే సిరీస్‌లో పాల్గొనడం వల్ల వచ్చే భారాన్ని తగ్గించేందుకే బుమ్రాకు వన్డేల నుంచి విశ్రాంతి ఇచ్చే నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బుమ్రాకు విశ్రాంతినిస్తే, టీమిండియాలో ఉన్న మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్ లేదా ఆకాశ్ దీప్ వంటి యువ పేసర్లకు దక్షిణాఫ్రికా వంటి బలమైన జట్టుపై తమ సత్తా నిరూపించుకోవడానికి ఇది గొప్ప అవకాశంగా మారుతుంది. ఇది జట్టు 'బెంచ్ స్ట్రెంత్' ను పరీక్షించడానికి కూడా ఉపయోగపడుతుంది. సెలెక్టర్లు త్వరలో అధికారికంగా జట్టును ప్రకటించనున్నారు. ఆ ప్రకటనలో బుమ్రా విశ్రాంతిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.







## కులదీప్ యాదవ్ ఖాతాలో

# అరుదైన రికార్డు

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్, చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు ఎంతో ప్రత్యేకంగా మారింది. ఇది కులదీప్‌కు ఈడెన్ గార్డెన్స్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ కావడం ఒక విశేషమైతే, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా వికెట్ తీయడం ద్వారా అతను ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ వికెట్‌తో కులదీప్ యాదవ్, భారత గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌లో 150 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా కులదీప్ అందుకున్న ఘనత, ఇతర భారత దిగ్గజాల రికార్డుల వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరుగుతున్న భారత్ %జం% సౌతాఫ్రికా తొలి టెస్ట్ మ్యాచ్ కులదీప్ యాదవ్ కెరీర్‌లోనే ప్రత్యేకమైనదిగా నిలిచింది. తన కెరీర్‌లో ఇప్పటివరకు ఆడిన 15 టెస్ట్ మ్యాచ్‌లలో, కులదీప్ యాదవ్ ఈడెన్ గార్డెన్స్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఇది అతనికి ఈ మైదానంలో ఆడుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా (3 పరుగులు) వికెట్ తీయడం ద్వారా కులదీప్ ఒక అరుదైన రికార్డును సాధించాడు.టెంబా బావుమా వికెట్‌తో, కులదీప్ యాదవ్ భారత గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌లో 150 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన 9వ భారత బౌలర్‌గా కులదీప్ యాదవ్ నిలిచాడు. ఈ మైలురాయిని చేరుకోవడానికి అతనికి కేవలం 87 ఇన్నింగ్స్‌లు మాత్రమే అవసరమయ్యాయి. కులదీప్ వేసిన బంతిని అర్థం చేసుకోలేకపోయిన టెంబా బావుమా, లెగ్ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ధ్రువ్ జురెల్‌కు సునాయాసమైన క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. కులదీప్ యాదవ్ తన కెరీర్‌లో వేగంగా ఈ వికెట్లను సాధిస్తున్న తీరును చూస్తే, భవిష్యత్తులో ఈ జాబితాలో అతను మరింత పైకి ఎదిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది.




# షమీకి మళ్లీ దక్కని చోటు

టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని ఏళ్ల తరబడి తన భుజాలపై మోసిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం జట్టులో లేకపోవడంపై పెద్ద చర్చ జరుగుతోంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున అద్భుతంగా రాణించినప్పటికీ.. షమీకి భారత టెస్ట్ జట్టులో చోటు దక్కలేదు. ఈ అంశంపై దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. మహ్మద్ షమీ సామర్థ్యాన్ని జట్టు యాజమాన్యం గౌరవిస్తున్నప్పటికీ.. యువ పేసర్ల ఇటీవల ప్రదర్శనను విస్మరించలేమని గిల్ స్పష్టం చేశాడు.భారత్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మ్యాచ్ నవంబర్ 14 నుంచి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈ సిరీస్ అత్యంత కీలకం. కోల్‌కతా టెస్ట్‌కు ముందు జరిగిన మీడియా సమావేశంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. "డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు చేరడానికి ఈ టెస్ట్ మ్యాచ్‌లు చాలా కీలకం. దక్షిణాఫ్రికా చాలా బలమైన ఛాంపియన్ జట్టు. ఆస్ట్రేలియాపై ఆడిన తర్వాత వెంటనే రెడ్ బాల్ క్రికెట్‌కు మారడం శారీరకంగా, మానసికంగా కష్టమే అయినా, ప్రొఫెషనల్‌గా దాన్ని ఎదుర్కోవాలి," అని అన్నాడు.అనుభవజ్ఞుడైన మహ్మద్ షమీ లేకపోవడంపై ప్రశ్నించగా.. గిల్ చాలా వ్యూహాత్మకంగా సమాధానం ఇచ్చాడు. "షమీ భాయ్ లాంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. కానీ మేము ప్రస్తుతం జట్టులో ఉన్న ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, బుమ్రా, సిరాజ్ వంటి ఆటగాళ్ల ఇటీవల అద్భుత ప్రదర్శనను విస్మరించలేము." అని అన్నాడు. ఈ కామెంట్స్‌తో జట్టు యాజమాన్యం షమీ స్థానంలో యువ పేసర్లు ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణపై పూర్తి విశ్వాసం ఉంచిందని స్పష్టమవుతోంది. షమీ ఎంపిక గురించి తుది నిర్ణయం సెలెక్టర్లదే అని చెబుతూనే, గిల్ తన నలుగురు పేసర్ల బృందంపై పూర్తి నమ్మకాన్ని ప్రదర్శించాడు.కెప్టెన్‌గా కోల్‌కతాలో అడుగు పెట్టడంపై శుభ్‌మన్ గిల్ తన భావోద్వేగాలను పంచుకున్నాడు."కోల్‌కతా నగరం నాకు చాలా ప్రత్యేకమైనది, నా ఐపీఎల్ కెరీర్ ఇక్కడే మొదలైంది. ఈ నగరం పంజాబ్ లాగే అనిపిస్తుంది. గతంలో పింక్ బాల్ టెస్ట్‌కు జట్టులో ఉన్నా ఆడలేదు. ఇప్పుడు కెప్టెన్‌గా ఇక్కడ ఆడటం చాలా ప్రత్యేకమైన అనుభూతి" అని గిల్ చెప్పాడు.కెప్టెన్సీ సమయంలో తన బలంపై నమ్మకం ఉంచుతానని, జట్టు కూర్పు విషయంలో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపాడు. పిచ్ అంచనా: ఈడెన్ గార్డెన్స్ వికెట్ సాధారణ భారత పిచ్‌లా ఉందని, సాయంత్రం వేళ వెలుతురు తగ్గే సమయాల్లో ఫాస్ట్ బౌలర్లకు సహాయం లభించినప్పటికీ, భారత పరిస్థితుల్లో స్పిన్నర్లే ఆట ఫలితాన్ని నిర్ణయిస్తారు అని గిల్ అంచనా వేశాడు. గిల్ జట్టులోని నాణ్యమైన ఆల్‌రౌండర్ల బలం గురించి నమ్మకంగా మాట్లాడాడు. అయితే అదనపు ఆల్‌రౌండర్ లేదా అదనపు స్పిన్నర్ (అక్షర్ పటేల్ లేదా కుల్దీప్ యాదవ్) ఎంపిక అనేది ఒక సవాలుతో కూడుకున్నదని అంగీకరించాడు. "నేను ఇప్పుడిప్పుడే కెప్టెన్‌గా ఇవన్నీ నేర్చుకుంటున్నాను," అని గిల్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# మొదటి రోజు టీమిండియాదే..

**తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన భారత్**

**సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 ఆలౌట్**

**సఫారీల పతనాన్ని శాసించిన జస్ప్రీత్ బుమ్రా**

**మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్**

**వికెట్ నష్టానికి 37 పరుగులు చేసిన భారత్**




రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్ టీమిండియా పట్టుబిగించే దిశగా సాగుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం ప్రారంభమైన ఈ టెస్ట్‌లో భారత్ సమష్టిగా రాణించింది. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) విఫలమైనా.. కేఎల్ రాహుల్59 బంతుల్లో 2 ఫోర్లతో 13 బ్యాటింగ్), వాషింగ్టన్ సుందర్(38 బంతుల్లో 6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీసాడు. భారత్ ఇంకా 122 పరుగుల వెనుకంజలో ఉంది.అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 159 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(48 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 31), వియాన్ మల్డర్(51 బంతుల్లో 3 ఫోర్లతో 24), ర్యాన్ రికెల్టన్(22 బంతుల్లో 4 ఫోర్లతో 23), టోనీ డీ జోర్జి(55 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా(5/27) ఐదు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించాడు. మహమ్మద్ సిరాజ్(2/47), కుల్దీప్ యాదవ్(2/36) రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు.టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్లు ఎయిడెన్ మార్క్‌రమ్(31), ర్యాన్ రికెల్టర్(23) శు భారంభం అందించారు. వన్డే తరహా బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జస్ప్రీత్ బుమ్రా విడదీసాడు. ర్యాన్ రికెల్టన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన మరుసటి ఓవర్‌లో మార్క్‌రమ్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ టెంబా బవుమా(3)ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చగా.. టోనీ డీ జోర్జితో కలిసి వియాన్ మల్డర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. దాంతో సౌతాఫ్రికా 105/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో భారత బౌలర్లు చెలరేగారు. వియాన్ మల్డర్‌ను కుల్దీప్ యాదవ్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 43 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కైల్ వెర్రెన్(16), మార్కో జాన్సెన్(0)లను సిరాజ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేయడంతో సౌతాఫ్రికాకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కార్బిన్ బోచ్(5)ను అక్షర్ పటేల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించగా సౌతాఫ్రికా 154/8తో టీ బ్రేక్ వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే మూడు బంతుల వ్యవధిలోనే సిమన్ హర్మర్(5), కేశవ్ మహరాజ్(0)లను బుమ్రా ఔట్ చేసి సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌కు తెరదించాడు.వ అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్(12) తీవ్రంగా నిరాశపర్చాడు. మూడు ఫోర్లతో జోరు కనబర్చిన అతన్ని మార్కో జాన్సెన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన సుందర్‌తో కలిసి కేఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. కొత్త బంతితో సఫారీ పేసర్లు చెలరగడంతో భారత బ్యాటర్లు ఆచితూచి ఆడారు. జిడ్డు బ్యాటింగ్‌తో వికెట్లను కాపాడుకున్నారు. ముఖ్యంగా రాహుల్ అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్‌తో బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. మరోవైపు సుందర్ సైతం అదే తరహాలో ఇన్నింగ్స్‌కు అడ్డుగోడలా నిలిచాడు. వెలుతురు లేమి కారణంగా అంపైర్లు త్వరగానే తొలి రోజు ఆటను ముగించారు.



# అవతార్-3 వచ్చేస్తోంది..
## రికార్డు స్థాయిలో రన్ టైమ్!



హాలీవుడ్ సంచలన దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టిస్తున్న దృశ్య కావ్యం 'అవతార్' సిరీస్‌కు సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ ఫ్రాంచైజీలో మూడో భాగంగా రానున్న 'అవతార్: ఫైర్ అండ్ ఆష్' సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రం ఏకంగా 3 గంటల 15 నిమిషాల (195 నిమిషాలు) నిడివితో రానుండటం విశేషం. దీంతో 'అవతార్' సిరీస్‌లోనే ఇది అత్యంత అధిక నిడివి గల చిత్రంగా రికార్డు సృష్టించనుంది.
గతంలో వచ్చిన 'అవతార్' (2009) మొదటి భాగం 2 గంటల 58 నిమిషాలు ఉండగా, రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 3 గంటల 12 నిమిషాల నిడివితో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు మూడో భాగం అంతకుమించిన నిడివితో రాబోతోంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 డిసెంబర్ 19న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండోరా గ్రహం నేపథ్యంలో సాగే ఈ కథలో ఈసారి ఓ కొత్త విలన్‌ను పరిచయం చేయబోతున్నారు. 'వరాంగ్' అనే ఈ పాత్రలో నటి ఊనా చాప్లిన్ కనిపించనుంది. పండోరా జీవధార అయిన ఐవా ను వ్యతిరేకించే తొలి నావి పాత్ర ఇదే కావడం కథలో కీలక మలుపు కానుంది.ఈ సినిమా గురించి దర్శకుడు జేమ్స్ కామెరూన్ మాట్లాడుతూ.. "గత భాగాలతో పోలిస్తే ఇది మరింత ఉత్కంఠభరితంగా, భావోద్వేగభరితంగా, భారీ స్థాయిలో ఉంటుంది" అని తెలిపారు. సామ్ వర్తింగ్టన్, జోయ్ సల్డానా, సిగోర్నీ వీవర్, కేట్ విన్‌స్లెట్ వంటి పాత తారాగణంతో పాటు కొత్తగా ఊనా చాప్లిన్ కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు.

# సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2 ?

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.




# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్ పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి





మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్-ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్స్ట్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు?



'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్.ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం.
ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.




## శ్రీవారిని దర్శించుకున్న అంజలి



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613